# Lollipop Song Lyrics

Modhatisaari modhatisaari
Prema gaale thakuthunte
Edhi raagam edhi thalam
Theliyadhaye ayyo paapam

Kaluvalanti kanulalona
Kalalavaayne dhookuthunte
Edhi gaanam edhi natyam
Theladhaye ayyo paapam

Theepiga oohalanni
Chuttumuttukunna vela
Manasuke longipoadame istam

Varadhala aashalanni
Katte thenchukunna vela
Vayasune pattukodame kastam

Ardham kani sarikotha chadhuvuni
Rathri pagalu chadhiveyyadam
Addham mundhu innalu erugani
Andam merugu dhidheyyadam

Antha gazibiziga ooguthundhe
Antha theekamakaga

Kalam kadhaladhe
Maikam tholagadhe
Moham vidhuvade
Preme unte

Dhooram jaragadhe
Bharam tharagadhe
Theeram dorakadhe
Inte prema lona unte

Rende kallu kadha
Avvi kallalaki illu kadha
Enni panchestunna inkonni mighile

Oondunuga

Okate gunde kadha
Adhi mari thalapula kunda kadha
Entha oompestunna avvadhu khaliyega

Prati maata chittram
Prati poota chaittram
Prati chota edho oka attram

Prati choopu andham
Prati vaipoo andham
Prati gaali dhooli gandham

Kalam kadhaladhe
Maikam tholagadhe
Moham viduvadhe
Preme unte

Dhooram jaragadhe
Bharam tharagadhe
Theeram dorakadhe
Inte prema lona unte

Modhatisaari modhatisaari
Prema gaale thakuthunte
Edhi swarnam edhi varnam
Theliyadhaye ayyo paapam

Adhupooleni pudhupooleni
Kudhupule vo cherukunte
Bharatlyrics.com
Edhi swapnam edhi satyam
Theladhaye ayyo paapam

Kadalila antuleni
Vintaa hai poonguthunte
Padavala kootukellada prayam

Adavila dattamaina
Aadamarupu kammukunte

Namanila chindulayyada pranam

Chittam chedaragootedhi ante
Premakarshane kaadha
Mottam rendu hrudyala nadooma
Tiraani gharshane raada

Edho satamatame rojanta
Edho kalavarame

Kalam kadhilene
Maikam tholighene
Mohnam kalighene
Prema valle

Dhooram jerighene
Bharam tharighene
Theeram dorikene
Antha prema maya valle.

*More Lyrics from [Vinay Shanmukh]*

## లాలిపాప్ Lyrics in Telugu

మొదటిసారి మొదటిసారి
ప్రేమ గాలే తాకుతుంటే
ఏది రాగం ఏది తాళం
తెలియదామే అయ్యో పాపం

కలువలాంటి కనులలోన
కలలవాయనే దూకుతుంటే
ఏది గానం ఏది నాట్యం
తేలదామె అయ్యో పాపం

తీపిగా ఊహలన్ని
చుట్టుముట్టుకున్న వేళ
మనసుకే లొంగిపోడమే ఇష్టం

వరదలా ఆశలన్నీ
కట్ట తెంచుకున్న వేళ
వయసునే పట్టుకోడమే కష్టం

అర్థం కాని సరికొత్త చదువుని
రాత్రి పగలు చదివేయడం
అద్దం ముందు ఇన్నాళ్ళు ఎరుగని
అందం మెరుగు దిద్దేయడం

అంత గజిబిజిగా ఉంటుందే
అంతా తికమకగా

కాలం కదలదే
Bharatlyrics.com
మైకం తొలగదే
మోహం విడువదే
ప్రేమే ఉంటే

దూరం జరగదే
భారం తరగదే
తీరం దొరకదే
ఇంతే ప్రేమలోన ఉంటే

రెండే కళ్ళు కదా
అవి కలలకి ఇల్లు కదా
ఎన్ని పనిచేస్తున్నా ఇంకొన్ని మిగిలే
ఉండునుగా

ఒకటే గుండె కదా
అది మరి తలపుల కుండ కదా
ఎంత ఒంపేస్తున్నా అవ్వదు ఖాళీయేగా

ప్రతి మాట చిత్రం
ప్రతి పూట చైత్రం
ప్రతి చోట ఏదో ఒక ఆత్రం

ప్రతి చూపు అందం
ప్రతి వైపు అందం
ప్రతి గాలి ధూళీ గంధం

కాలం కదలదే
మైకం తొలగదే
మోహం విడువదే
ప్రేమే ఉంటే

దూరం జరగదే
భారం తరగదే
తీరం దొరకదే
ఇంతే ప్రేమలోన ఉంటే

మొదటిసారి మొదటిసారి

ప్రేమ గాలే తాకుతుంటే
ఏది స్వర్ణం ఏది వర్ణం
తెలియదాయే అయ్యో పాపం

అదుపులేని పొదుపులేని
కుదుపులే ఓ చేరుకుంటే
ఏది స్వప్నం ఏది సత్యం
తెలదాయే అయ్యో పాపం

కడలిలా అంతులేని
వింత హాయి పొంగుతుంటే
పడవలా కొట్టుకెళ్ళదా ప్రాయం

అడవిలా దట్టమైన
ఆదమరపు కమ్ముకుంటే
నెమలిలా చిందులెయ్యదా ప్రాణం

చిత్తం చెదరగొట్టేది అంటే
ప్రేమాకర్షణే కాదా
మొత్తం రెండు హృదయాల నడుమ
తీరని ఘర్షణే రాదా

ఏదో సతమతమే రోజంతా
ఏదో కలవరమే ఏ ఏఏ

కాలం కదిలెనే
మైకం తొలిగెనే
మౌనం కరిగెనే
ప్రేమ వల్లే

దూరం జరిగెనే
భారం తరిగెనే
తీరం దొరికెనే
అంతా ప్రేమ మాయ వల్లే.

*More Lyrics from [Vinay Shanmukh]()*